A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 54 గురువారం - 24 -ఆగస్ట్ - 2023 పేజీలు 4. వేల :4 /

## పద్మావతినగర్ సొసైటిలో

# అలజడి


- సొసైటీ అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మాణం ?
-జాబితాలో డైరెక్టర్ భరత్ కుమార్
- ఇరువురు ఒకవైపు ... ఆరుగురు మరో వైపు
- తీర్మాణానికి ఐదు మంది డైరెక్టర్ల కోరం
- అక్రమాలపై నోరు విప్పని కార్యదర్శి
- కమిటీ సమావేశానికి డైరెక్టర్ల ఒత్తిడి




అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు23:
జిల్లా కేంద్రంలోని పద్మావతినగర్ సొసైటీ కమిటీ రెండుగా చీలింది. ఎనిమిది మంది డైరెక్టర్ల కమిటిలో ఇద్దరు డైరెక్టర్లు ఒక వైపు, ఆరుగురు డైరెక్టర్లు మరో వైపుగా చీలిపోయారు. ఎనిమిది మంది డైరెక్టర్లలో సొసైటి అధ్యక్షుడుగా ఒకరు, కార్యదర్శిగా మరొకరు మిగిలిని ఆరుగురు డైరెక్ట ర్లుగా ఉన్నారు. సొసైటి అధ్యక్షుడు కటకం శశిధర్ తోపాటు ఆయన తం డ్రి డైరెక్టర్ భరత్ కుమార్ పై మిగిలిన డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశారు. కమిటిలోని కీలక సభ్యుడు ఒకరు తెర వెనుక మంత్రాంగాన్ని పూర్తి చేసినట్లు తెలుస్తోంది. సొసైటీ అక్రమాలు ఒక్కొక్కటిగా బయ టకు వస్తున్నా కార్యదర్శి ప్రద్యుమ్నా రెడ్డి నోరు విప్పలేదు. కమిటీ సమావేశానికి డైరెక్టర్ల నుంచి ఒత్తిడి పెరిగిన ట్లు తెలుస్తోంది. కటకం భరత్ కుమార్, కటకం శశిధర్ పై పోలీసు చీటింగ్ కేసులు నమోదు కావడంతో ఆజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కటకం కుటుంబ సమస్య సొసైటీ మెడకు చుట్టుకోవడం తో డైరెక్టర్ కామిని పుల్లయ్యపై చీటిం గ్ కేసు వరకు వెళ్లింది. అవిశ్వాస తీర్మానానికి రంగం సిద్ధం కావడంపై అందిస్తున్న కథనం ఇది..

**పద్మావతినగర్ సొసైటిలో అధ్యక్షుడిగా**

కటకం శశిధర్, కార్యదర్శిగా ప్రత్యు మారెడ్డి, డైరెక్టర్లుగా గోళ్ళ జయకృష్ణ, కూరాకు సబ్రమణ్యం, కామిని పుల్లయ్య, శ్యామసుందర్ గుప్తా, వెంకటేశ్వర నాయుడు, భరత్ కుమార్ లు ఉన్నారు. ఇప్పటికే కటకం శశిధర్, భరత్ కుమార్, కామిని పుల్లయ్యలపై చీటింగ్ కేసులు నమోదు అయ్యాయి. పోలీసుల వద్ద మరో రెండు ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయి. ఆ రెండు కేసులు నమోదు అయితే మరో ఇద్దరిపై చీటింగ్ కేసులు నమోదు కావడం ఖాయంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితు ల్లో సొసైటీ కమిటీలో విభేదాలు పొడ చూపాయి. కటకం కుటుంబ సమస్య సొసైటి మెడకు చుట్టుకుంటుండటంతో ఇందులో నుంచి బయట పడే మార్గాల ను డైరెక్టర్లు అన్వేషిస్తున్నారు. అందు లో భాగంగా సొసైటిలోని కీలక సభ్యుల మధ్య ఇప్పటికే రెండు సార్లు సమావేశాలు జరిగినట్లు తెలుస్తోంది. సొసైటిలోని కీలక సభ్యుడు ఒకరు తెర వెనుక చక్రం తిప్పుతున్నారు. సొసైటి కమిటిలోని కీలక సభ్యుడైన కార్యదర్శి ప్రథ్యుమ్నారెడ్డి అక్రమాలపై స్పందన కరవైంది. ఆయన నోరు విప్పితే విస్తు గొలిపే విషయాలు బయటకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో వైపు పోలీసులు సొసైటి కమిటి సభ్యులను బాధ్యులుగా చేసే అవకాశాల ను పదును పెడుతున్నారు. సొసైటిలోని కీలక సమాచారాన్ని పోలీసులు కోరారు. ఇంకొక్క వైపు కటకం సాయికృష్ణ ప్లాట్ రిజిస్ట్రేషన్ పై జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో ఈ నెల 25న ఇరువర్గాలను హాజరు కావాలని డిఆర్ ఆదేశాలను ఒక వర్గం అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రెండు కేసుల్లో యాంటిస్పెటరీ బెయిల్ కోసం కటకం భరత్ కుమార్, శశిధర్లు కోర్టులను ఆశ్రయించారు. అక్కడ అందుకు భిన్నమైన ఫలితాలు రావడంతో మరో అవకాశంపై ఆశలు పెట్టుకున్నారు. ఈలోగా కమిటి డైరెక్టర్లు అత్యవసర సమావేశానికి ఈ నెల 26 తర్వాత సమావే శం కానున్నారు. సొసైటి కమిటి కోరం ఐదుగురు డైరెక్టర్లు అవసరం అవుతారు. ఆరుగురు డైరెక్టర్లు ఒక వైపు ఉండటంతో కమిటీ సమావేశమై అధ్యక్షుడితోపాటు డైరెక్టర్ భరత్ కుమార్ పై అవిశ్వాస తీర్మాణం పెట్టె అంశంపై సాధ్యా సాధ్యాలను న్యాయ నిపుణుల సలహాలను కోరినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. మరి రెండవ వర్గం దీనిపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.





## చంద్రయాన్-3 ల్యాండింగ్ విజయవంతం.

**-దక్షిణ ధృవంపై తొలి అడుగు మనదే.**
**-చంద్రుడిని ముద్దాడిన విక్రమ్ ల్యాండర్.**
**-దక్షిణ ధృవంపై అడుగు పెట్టి చరిత్రపుటల్లోకి భారత్.**
**-చంద్రుడిపై కాలుమోపిన నాలుగో దేశంగా భారత్**

అంధ్రప్రగతి ఆగస్టు23:
చంద్రయాన్-3 ల్యాండింగ్ విజయవంతమైంది. సాఫ్ట్ ల్యాండింగ్ బుధవారం ప్రక్రియ ముగిసింది. దీంతో చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ చరిత్రపుటల్లోకి ఎక్కింది. చంద్రుడిపై కాలు మోపిన నాలుగో దేశం భారత్. సరిగ్గా సాయంత్రం గం. 6.05 నిమిషాలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడిని ముద్దాడింది. శాస్త్రవేత్తలను ప్రధాని నరేంద్ర మోడీ అభినందించారు.ం

## జడ్జి జయకుమార్ ను సస్పెండ్ చేసిన సుప్రీంకోర్టు

తెలంగాణ ప్రజాప్రతినిధుల కోర్టు జడ్జి జయకుమార్ ను సుప్రీంకోర్టు సస్పెండ్ చేసింది. మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎన్నికపై జడ్జి జయకుమార్ కీలక తీర్పును వెలువరించారు. శ్రీనివాస్ గౌడ్ సహా 10 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాల అధికారులపై కేసు పెట్టాలని కూడా ఆయన ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయనపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజ్యాంగబద్ధ వ్యవస్థలపై కేసులు పెట్టాలని ఎలా ఆదేశిస్తారని ప్రశ్నించింది. ఆయనపై సస్పెన్షన్ ను విధించింది

# గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రానికి

# రూ. 25,800 వేల కోట్ల పెట్టుబడులు

-రూ. 10 వేల కోట్ల విలువైన ప్లాంట్ ఏర్పాటుకు ఎన్ హెచ్ పీసీతో ఒప్పందం. -మెగావాట్ కు లక్ష చొప్పుల ప్రభుత్వానికి వందేళ్ల పాటు రాయల్టీ ఆదాయం.

-3 గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు. -గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో దేశానికే ఆదర్శంగా ఏపీ.... సీఎం జగన్




ఆంధ్ర ప్రగతి తాడేపల్లి ఆగస్టు 23:
గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రానికి రూ. 25,800 వేల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు సీఎం జగన్ ప్రకటించారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో భాగంగా 4,300 మెగావాట్ల సామర్థ్యమున్న ఎం ఎం గ్రీన్ కో, ఆర్సిలర్ యుటెల్, ఎకోరెన్ గ్రీన్ ఎనర్జీ కంపెనీలకు చెందిన సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులతో రాష్ట్రానికి గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ. 25,800 కోట్ల పెట్టుడులతో దాదాపు 6 వేలకు పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

# గోరుకల్లు రిజర్వాయర్ భద్రతపై ప్రజలలో భయాందోళనలు.



ఆంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు23:
గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణ, నిర్వహణపై రాయలసీమ ప్రజలలో మరీ ముఖ్యంగా నంద్యాల ప్రాంత ప్రజలలో భయాందోళనలు కలుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం సమగ్ర సాంకేతిక నివేదికను విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. బుధవారం నంద్యాల సమితి కార్యాలయంలో గోరుకల్లు రిజర్వాయర్ భద్రతపై పత్రికా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ. గోరుకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లో 261.5 మీటర్ల గరిష్ట స్థాయిలో 12.44 టి.ఎం.సీ. లో నీటిని నిలువ ఉంచడానికి డిజైన్ చేసారు. రిజర్వాయర్లో నీటిని నింపే గరిష్ట స్థాయి పైన నీటి అలల తాకిడిని తట్టుకునే వెసులుబాటు కోసం రిజర్వాయర్ బండ్ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అందుకోసం రిజర్వాయర్ ను 265.6 మీటర్ల స్థాయిలో రివిట్మెంట్ తో కూడిన బండ్ నిర్మాణం చేపట్టడానికి ప్రాజెక్టు డిజైన్ చేసారని ఆయన పేర్కొన్నారు.

కానీ రిజర్వాయర్ బండ్ నిర్మాణం అసంపూర్తిగా 261 మీటర్ల వరకు మాత్రమే పాలకులు చేసారని ఆయన తెలిపారు. గోరుకల్లు ప్రాజెక్టు పరిరక్షణకు మిగిలిన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయవలసి ఉన్నప్పటికీ, ఆ నిర్మాణ పనులను జి.వో. నెం 365 తేది 8.7.2020 ద్వారా నిలుపుదల చేయడమే కాకుండా మరి 5 సంవత్సరాల వరకు నిర్మాణాలు చేపట్టకుండా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్నిఆయన తప్పుబట్టారు.

రిజర్వాయర్ పనులను పూర్తి చేయకుండా, రిజర్వాయర్ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వకుండా రిజర్వాయర్ లో 10. 82 టి ఎం సీ ల నీటిని 257.84 మీటర్ల ఎత్తులో గత సంవత్సరం డిసెంబర్ లో నిలిపారని తెలిపారు. రిజర్వాయర్ బండ్ నిర్మాణం పూర్తి చేయకుండా, రిజర్వాయర్ అలల తాకిడిని పరిగణనలోకి తీసుకోకుండా ఈ స్థాయిలో నీటిని నిలువ చేయడం వలననే రిజర్వాయర్ బండ్ 60 మీటర్ల మేర 250 మీటర్ల నుండి 240 మీటర్లకు రివిట్మెంట్ జారిందన్న భావన రాయలసీమ సమాజంలో నెలకొని ఉంది. దీనితో రిజర్వాయర్ భవిష్యత్తు ఆందోళనకరంగా మారిందిని రాయలసీమ సమాజం భావిస్తున్నదని అన్నారు.

సాంకేతికంగా నీటిని నిలువ చేయకూడని స్థాయిలో రిజర్వాయర్ లో నీటిని నింపడంలో రిజర్వాయర్ భద్రతను విస్మరించి, రాయలసీమ వాసులకు పూర్తిగా నీరందిస్తున్నామనే ప్రచారానికే పాలకులు ప్రాధాన్యతను ఇచ్చినట్లుగా రాయలసీమ సమాజం భావిస్తున్నదని ఆయన అన్నారు.

గతంలో అంజయ్య గారు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు మాజీ శాసనసభ్యులు బొజ్జా వెంకట రెడ్డి, ఇతర స్థానిక రాజకీయ నాయకుల కృషితో ఎస్ ఆర్ బి సి ప్రాజెక్టును సాధించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. పి వి నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా ఉండగా కోట్ల విజయభాస్కరరెడ్డి, బొజ్జా వెంకటరెడ్డి గార్ల కృషితో ఎస్ ఆర్ బి సి కి గుండెకాయ లాంటి గోరుకల్లు నిర్మాణం సాధించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ప్రాజెక్టు శాశ్వత రక్షణకు అవసరమైన సాంకేతిక పరమైన నిర్మాణాలను చేపట్టక కేవలం రాజకీయ ప్రచారం కోసం స్థాయికి మించి నీటిని రిజర్వాయర్ లో నింపడం వలన గోరుకల్లు రిజర్వాయర్ శాశ్వతంగా భూస్థాపితం అయ్యే పరిస్థితులు దాపురించాయా అనే భయాందోళనలను ఆయన వ్యక్తపరిచారు. పాలకుల చర్యలతో రాయలసీమ ప్రజలు, ముఖ్యంగా నంద్యాల ప్రాంత ప్రజలు తమ ప్రాణ, ఆస్తి, ఉపాధి భద్రతకు ప్రమాదం పొంచి ఉందని భావిస్తున్నారని అన్నారు.

ఈ అంశాలపై ప్రభుత్వం సమగ్ర సాంకేతిక నివేదికను విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని, అదే సందర్భంలో ఈ ప్రాజెక్టు మరమ్మతులకు సాంకేతిక నిపుణులు పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించి, తక్షణమే పనులు మొదలు పెట్టాలని, పూర్తి స్థాయి బండ్ నిర్మాణం తక్షణమే చేపట్టాలని దశరథరామిరెడ్డి డిమాండ్ చేసారు.

ఈ సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, షణ్ముఖరావు, రాఘవేంద్ర గౌడ్, కొమ్మా శ్రీహరి, నిట్టూరు సుధాకర్ రావు, పర్వేజ్ పాల్గొన్నారు



## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి.

ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 23:
జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల ధ్రువీకరణ తదితర అంశాల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. బిఎల్ఓలు ఇంటింటికీ తిరిగి ఓటర్ల వివరాలను పరిశీలిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను భాగస్వామ్యం చేయాలన్నారు. సుమోటోగా డబుల్ ఓటర్లను తొలగించకుండా ఫామ్ 7 ద్వారా అవసరమైన ఫార్మేట్లలో పూరించి ప్రత్యేక దస్త్రాల్లో భద్రపరచాలన్నారు. వలస వెళ్లిన ఓటర్లు డూప్లికేషన్ కాకుండా ఇన్స్టక్షన్స్ ఇచ్చి వెరిఫై చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫైళ్లు ప్రాపర్ గా మైంటైన్ చేస్తూ ఈసీఐ అధికారులు అడిగిన వెంటనే విశదీకరించేలా సిద్ధం చేసుకోవాలన్నారు. ఒకే కుటుంబంలోని కుటుంబ సభ్యుల ఓట్లు వేరువేరు పోలింగ్ స్టేషన్లో ఉండకుండా ఒకే పోలింగ్ స్టేషన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని మరోసారి కలెక్టర్ ఈఆర్ఓ లను ఆదేశించారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 23:
నంద్యాల మండలములోని బిల్లలాపురము మరియు కానాల గ్రామములోని రైతు భరోసా కేంద్రాన్ని వ్యవసాయ అధికారి, నంద్యాల వారు తనిఖీ చేసి రైతు భరోసా కేంద్రములో ఏర్పాటు చేసిన ప్రస్తుత వాతావరణ పరిస్థతులపై మరియు ప్రత్యామ్నాయ పంటల పై రైతులకు అవగాహన కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిళ్ళలాపురము మరియు కానాల గ్రామములో అధికముగా వరి సాగు చేయడం జరిగినది. కాగా ప్రస్తుతము వర్షాభావ పరిస్థితులు దృష్టిలో వుంచుకొని ఇకపై వరి వేసే రైతులు కాలువలకు నీరు వచ్చే సమయాన్ని బట్టి వేసుకోవాలని లేకపోతే ప్రత్యామ్నాయ పంటలు గా జొన్న, మినుము, కొర్ర పంటలు వేసుకోవచ్చు అని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమము లో బాగంగా ఈ పంట లో ప్రతి రైతు తమ పంటలను నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ పంటలో నమోదు చేసుకున్న కౌలు రైతులకు మాత్రమే ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాలు అందుతాయని తెలియజేశారు. అలాగే వాస్తవ కౌలు దారుల పేరు మీద మరియు వాస్తవ నీటి వనరులు ఆధారము పై మాత్రమే పంట నమోదు చేయాలని వి ఏ ఏ లను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఏఈఓ మని మోహన రెడ్డి, పిఏసిఎస్ కానాలా చైర్మన్ జగదీశ్వర రెడ్డి, ఎంపీటీసీ రంగారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలో అవినీతి రహిత పాలన అందస్తున్నాం.

### - ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో జనరంజక పాలన, అవినీతి రహిత పాలన అందస్తున్నదని ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్సార్ నగర్ లో 139వ రోజు బుధవారం వార్డు ఇంచార్జ్ టీవీ రమణ కౌన్సిలర్ సావిత్రమ్మ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొన్నారు. జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అలాగే స్థానిక సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే అక్కడే ఉన్న అధికారులకు తెలిపి పరిష్కరించాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులకు కరపత్రాలను వారు అందజేశారు. ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో జనరంజక పాలన, అవినీతి రహిత పాలన అందస్తున్నదని తెలిపారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ఆర్ నగర్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని. పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మరింత సౌకర్యవంతం కల్పిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత సంక్షేమ అభివృద్ధి రెండింటినీ పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు వైఎస్ఆర్ ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మబ్బున్నిసా, ఆప్కో డైరెక్టర్ సుబ్బారాయుడు వైసిపి నాయకులు అంకాలయ్య, బాబురావు, నరసింహారావు శెట్టి ,తిరుపతయ్య, జాకీర్ హుస్సేన్, అన్వర్ భాష, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పుల్లమ్మ, వెంకటస్వామి శెట్టి, ఆచారి, రాము, ఉమాకాంతయ్య ,బాబు ,చిరు, సోమశేఖర్ ,శివ ,గోరే ,ముర్తుజా, చెన్నప్ప ,మరియు వార్డు సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి !



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23:
వికలాంగుల కు అంత్యో దయ కార్డులు అందించాలని ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని, వికలాంగుల హక్కుల చట్టం 2016 ను ప్రతిష్టంగా అమలు చేయాలని, నంద్యాల నూతన జిల్లాకు వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో వికలాంగులకు రాంపులు ఏర్పాటు చేయాలని, డిసేబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ సంస్థకు ఐదు సెంట్ల స్థలం కమ్యూనిటీ హాలు కొరకు స్థలం కేటాయించాలని,ప్రింటింగ్ లో ఉన్న 70 మోటరేజ్ బ్యాటరీ ట్రై సైకిల్స్ వికలాంగులకు అందించాలని తదితర సమస్యల పైన డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఫౌండర్ %ఽ% ప్రెసిడెంట్ వికలాంగుల సంక్షేమ శాఖ చైర్మన్ కుమారి పటాన్ ముంతాజ్ గారికి మరియు వికలాంగుల సహాయ సంచారకులు ఫాతిమా మేడం కి వినతిపత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కిరణ్ కుమార్,నబి రసూల్ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించకపోతే కఠిన చర్యలు.

### -సచివాలయ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్.
### -స్పందనకు సంబంధించిన రిజిస్టర్లు పక్కాగా నిర్వహించండి.
### -సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 23:
సచివాలయ సిబ్బంది క్రమశిక్షణతో అప్పగించిన పనులను నిర్దేశిత కాల పరిమితిలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణం విద్యానగర్ లోని 24 వ వార్డు సచివాలయాన్ని, వైఎస్ఆర్ నగర్ లోని 38 వ వార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. మధ్యాహ్నం 3 గంటలైనా భోజనానికి వెళ్లిన సచివాలయ సిబ్బంది ఎవరు రాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించినప్పటికీ సిబ్బంది ఆలస్యంగా రావడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ... మరోసారి పునరావృతం అయితే తీవ్ర కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్పందనకు సంబంధించిన రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలిస్తూ ఫిర్యాదులు నిర్ణీత కాల పరిమితిలోపు స్పందన వినతులను పరిష్కరించడంతోపాటు అప్పజెప్పిన రిజిస్టర్లన్నిట్లో నమోదు చేయాలన్నారు. బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) ను పర్యవేక్షిస్తూ పట్టణంలో పెండింగ్ ఉన్న 2500 మంది పిల్లల నమోదును వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిఇఓ సుధాకర్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక విద్య లో బడి ఈడు పిల్లల నమోదు (గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే) వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణంలోని అన్ని వార్డు సచివాలయాలను తనిఖీ చేసి సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. అలాగే బిఎల్వోల రిజిస్టర్ లను తనిఖీ చేస్తూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సవరణకుఇంటింటికి వెళ్లి విచారించి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



ఆంధ్ర ప్రగతి తెలుగు దినపత్రిక
గురువారం - 24 -ఆగస్ట్ - 2023

# జర్నలిస్టులపై దాడి...
# కౌంటర్ కేసులు పెట్టడం సిగ్గు చేటు.

**-పాత్రికేయులకు వివిధ  ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీలు,న్యాయవాదుల మద్దతు -మీడియా పై దాడి..-ప్రజాస్వామ్యం పై దాడి..**













ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్ట్ 23:.
నంద్యాల జిల్లా పాత్రికేయులపై పెట్టిన అక్రమకేసులకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రీలే నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి.
జర్నలిస్టులపై దాడులు చేసి,అక్రమ కేసులు నమోదు చేయడం సిగ్గు చేటు అని
జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి అని నంద్యాల విద్యా సంస్థల అధినేత గడ్డం రామకృష్ణ రెడ్డి అన్నారు. రెండవ రోజు దిక్షా శిభిరం ను ప్రారంభించారు.
సీనియర్ జర్నలిస్ట్ శ్రీరామ చంద్రమూర్తి
దీక్షా శిబిరానికి చేరుకొని ఏపీయూడబ్ల్యూజే సంఘీభావం తెలిపారు ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.
వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అన్ని రంగాల పైన కేసులు నమోదు చేస్తుందని అన్నారు.

**ఉద్యమం మరింత ఉధృతం.**
**ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ లాల్**

మహానంది వార్తా రిపోర్టర్ మదు పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి. పోలీసులు అక్రమంగా బనాయించిన కేసులు వెంటనే ఎత్తివేయాలని.. లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్యాంసుందర్ లాల్ అన్నారు.

**వీరారెడ్డి కి ప్రభుత్వం గన్ లైసెన్స్ రద్దు చేయాలి.**
**జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలం బాబు**

మహానంది మండల వైసీపీ నాయకుడు వీరారెడ్డి కి ప్రభుత్వం ఇచ్చిన గన్ లైసెన్స్ రద్దు చేయాలని నంద్యాల జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చలం బాబు డిమాండ్ చేశారు.
గన్ కల్చర్ పై కలెక్టర్, ఎస్పీ దృష్టి సారించాలి అన్నారు.
ప్రభుత్వం అర్హులైన వారికి మాత్రమే భద్రతాపరమైన గన్ లైసెన్స్ ఇవ్వాలని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి గోడమీది పిల్లి లాంటి వారికి ఎందుకు మద్దతిస్తున్నారో ఆలోచించండి అని అన్నారు.
అఖిల పక్షం బృందంతో అటవీ భూములను సందర్శిస్తాం.
ఏపీయూడబ్ల్యూజే నంద్యాల జిల్లా అధ్యక్షులు. లక్ష్మీనరసింహ
మహానంది మండలంలో అటవీ భూములు ఆక్రమణకు గురయ్యాయి.. అటవీ భూములను అఖిలపక్ష బృందంతో సందర్శించి నిజానిజాలు నిగ్గు తేలుస్తామన్నారు. అటవీ భూములు ఆక్రమించిన వారు న్యాయస్థానం లో సమాధానం చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు.

**జర్నలిస్ట్ లకు సిపిఎం మద్దత్తు..**
**సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్**

మహానంది మండలంలో వైసిపి నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమించడం.. ప్రభుత్వ, అటవీ భూముల్లో అక్రమ ఎర్ర మట్టి తవ్వకాలు జరపడం పై చర్యలు తీసుకోవాలి అన్నారు.
జర్నలిస్టులు రాసిన వార్తల ఆధారంగా జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలి అన్నారు.
జర్నిస్టులపై నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు.
జర్నలిస్టుల వెంట సిపిఎం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

**మహానంది ఎస్సై సీఐపై కేసును నమోదు చేయాలి**
**నంద్యాల న్యాయవాదులు**

జర్నలిస్టులకు అండగా ఉంటామని నంద్యాల కు చెందిన న్యాయవాదులు అన్నారు.ఉచితంగా న్యాయ సహాయం అందజేస్తాం అన్నారు.
అక్రమ కేసులు బనాయించిన మహానంది ఎస్ఐ,తాలూకా సిఐ లపై ప్రైవేట్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.
చట్టాన్ని చేతిలోకి తీసుకుని చట్టా వ్యతిరేకమైన చర్యలకు పాల్పడిన ఎస్ఐ సిఐల పైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.
భూ ఆక్రమణదారులకు మద్దతు ఇస్తే... శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి మీకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్తారు అని నంద్యాల న్యాయవాదులు చిన్న లింగమయ్య..బాలహాజీ అన్నారు.

**యదా రాజా... తదా ప్రజా**
**మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి**

నంద్యాల జిల్లా కలెక్టరేట్ ఎదురుగా జర్నలిస్టులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు చేసే వారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరామయింపజేశారు.
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎప్పుడూలేని విధంగా జర్నలిస్ట్ లపై దాడులు జరుగుతున్నాయని మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి అన్నారు. రాజు ఎలా ఉంటే ప్రజలు అలా ఉంటారని ఎద్దేవా చేశారు.
మరో రెండు గంటల్లో చంద్రయాన్ ల్యాండ్ అవుతుంది. 2024 లో చంద్రబాబు ప్రభుత్వం వస్తుందని జోష్యం చెప్పారు.
రెండవ రోజు మద్దతు తెలిపిన రాజకీయపార్టీలు,ప్రజా సంఘాల నాయకులు,ప్రముఖులు
దీక్షలను ప్రారంభించిన ప్రముఖులు.. నాయకులు
దీక్షలో పాల్గొన్న వారు.
చలా మధు,నూర్ భాషా,ఫిరోజ్,ప్రభాకర్,భరత్,రాజశేఖర్,నాగమణి,మద్దిలేటి,సునీత ,వై.మదు.మధు గౌడ్,వెంకట సుబ్బయ్య
దీక్షకు మద్దతు తెలిపిన వారు.....
యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్యామ్ సుందర్ లాల్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, గౌరవ సలహాదారుడు కనక రాజు,ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ సలహాదారుడు శశి శేఖర్ శర్మ, జిల్లా అధ్యక్షుడు మధు,ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ భాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చలం బాబు
సిపిఎం జిల్లా నాయకులు రమేష్,పుల్లా నరసింహులు,బాల వెంకట్,శివ,లక్ష్మణ్ తదితరులు
ఎంఎర్పిఎస్ నాయకుడు కృష్ణా తదితరులు
ఐయుఎమ్ ఎల్ రాష్ట్ర, జిల్లా నాయకులు మౌలానా రఫీ యుద్దీన్,మౌలానా సలాం తదితరులు
నంద్యాల జిల్లా సిపిఐ నాయకులు భాబా ఫకృద్దీన్,సిఐటియు నాయకులు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకుడు సుబ్బరాయుడు తదితరులు
మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పులికొండన్న,నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కాశన్న నాయకులు బాల నాయుడు, సీతారాములు,ఈశ్వర్య,శేఖర్,శ్రీనివాసులు,మల్లెష్,జయరాం,పరమేష్,సూరి
ఎంఐఎం నంద్యాల నియోజకవర్గం ఇన్ చ్చార్జ్ అక్బర్ హుస్సేన్ పట్టణ నాయకులు
గిరిజన ప్రజా సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్,రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్
సిపిఐ ఎంఎల్ నంద్యాల డివిజన్ కార్యదర్శి శంకర్,పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు రఫి తదితరులు
నంద్యాల న్యాయవాదులు బాలహాజి,లింగమయ్య



# గన్నవరం టీడీపి ఇంఛార్జ్ గా యార్లగడ్డ వెంకట్రావు!

**-అధికారికంగా ప్రకటించిన యువనేత లోకేష్.-తల్లిలాంటి పార్టీకి వంశీ వెన్నుపోటు పొడిచారు.**

**-పిల్లసైకోని రాజకీయంగా శాశ్వత సమాధి చేయాలి.-కలసికట్టుగా గన్నవరంలో పసుపుజెండా ఎగురేయాలి.**

**-గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి చేసే బాధ్యత నాది. -లోకేష్ సమక్షంలో భారీగా టిడిపిలోకి చేరికలు.**




ఆంధ్ర ప్రగతి గన్నవరం ఆగస్టు 23: గన్నవరం ఇంఛార్జ్ గా యార్లగడ్డ వెంకట్రావును ప్రకటిస్తున్నా, పిల్లసైకో వంశీని, సన్నబియ్యం సన్నాసి వంశీని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. గన్నవరం సమీపంలోని చినఅవుటపల్లి ఎస్.ఎమ్.కన్వెన్షన్ హాలులో పలువురు వైసిపినేతలు, వారి అనుచరులతో యువనేత లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ కంచుకోట గన్నవరం. ఎందరో గొప్పవ్యక్తులు ఎమ్మెల్యేలుగా గన్నవరం నుండి ఎన్నికయ్యారు. గతంలో మేము చేసిన తప్పువల్లే గన్నవరం ప్రజలు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. హేమాహేమీలను కాదని పేరు కూడా తెలియని వంశీని ఎమ్మెల్యేను చేశాం. 2019లోనూ భిన్నాభిప్రాయాలున్నా రెండోసారి వంశీని ఎమ్మెల్యేను చేశాం. ఇప్పుడు మాపై తప్పుడు ఆరోపణలు చేసే వంశీ ఆనాడు ఎందుకు బి.ఫామ్ తీసుకున్నాడు? రాజకీయాల్లో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి. దేవుడు అన్నిరకాల పరీక్షలు పెడతారు, వాటిని తట్టుకున్నవారే నిలబడతారు. నాపైన, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా ఈ ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు పెట్టింది. గన్నవరం టీడీపీ కార్యకర్తలపై దొంగ కేసుల పెట్టి, పార్టీ కార్యాలయంపైనా ఈ పిల్లసైకో దాడులు చేయించాడు. పిల్లసైకోను గెలిపించడానికి కృషి చేసిన టీడీపీ కార్యకర్తలపైనే కేసులు పెట్టి వేధించారు, అతనికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తా. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిన తర్వాత తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వంశీని రాజకీయంగా శాశ్వతంగా సమాధి చేయాలి, గన్నవరం గడ్డపై టిడిపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అందరూ కలసికట్టుగా పనిచేయాలి.

**అర్జునుడు కుటుంబానికి అండగా ఉంటాం!**

పిల్లసైకో వైసీపీలోకి వెళ్లిన తర్వాత ధైర్యంగా బచ్చుల అర్జునుడు ముందుకు వచ్చారు. అంచలంచెలుగా అర్చునుడు పార్టీలో ఎదిగారు. అమరావతి కోసం అసెంబ్లీలో పోరాడారు. వైసీపీ మంత్రులు ఎమ్మెల్సీలకు డబ్బులిచ్చి లాగాలని చూసినా నేను పుట్టింది టీడీపీలో, చనిపోయేది కూడా టీడీపీలోనే అని అర్జునుడు అన్నారు. కౌన్సిల్ లో నాపై దాడి చేసేందుకు ఒక మంత్రి ప్రయత్నిస్తే అర్జునుడు ముందుండి పోరాడారు. వైసీపీ వచ్చాక చాలా మంది ఇబ్బంది పడి జైలుకు వెళ్లారు. మీ అందర్నీ కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా. 2019 నుండి 2024 మధ్య ఎక్కువ ప్రజా సమస్యలపై పోరాడి ఎక్కువ కేసులున్నవారికి నామినేటెడ్ పోస్టుచ్చే బాధ్యత నేను తీసుకుంటా. బచ్చుల అర్జునుడు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం.

**పిల్లసైకోను శాశ్వతంగా సాగనంపండి!**

పిల్ల సైకో వంశీని శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పించాలి. పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు గన్నవరం నియోజకవర్గానికి పెద్దమొత్తంలో నిధులు అందించాం. నేను క్షమాపణ చెప్పాలని అంటున్నారు... హెచ్సీఎల్, అపోలో టైర్స్ పరిశ్రమలు తెచ్చినందుకు, సీసీ రోడ్లు వేసినందుకు, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను అందించినందుకు క్షమాపణ చెప్పాలా? పట్టిసీమ కట్టిన దేవుడు చంద్రబాబు అని వంశీనే అన్నాడు, రెండు రోజుల తర్వాత పార్టీ మారాడు. ఒక్కరు పోతే వందలాది మంది నేతలను టీడీపీ తయారు చేస్తుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత మంగళగిరిలో టీడీపీ రెండు సార్లే గెలిచింది, కష్టమైన నియోజకవర్గాన్ని నేను ఎంచుకున్నా. కానీ భయపడి పారిపోలేదు. అధికారంలోకి వచ్చాక నిరంతరం నేను మీకు అందుబాటులో ఉంటా. వైసీపీ నుండి టీడీపీలో చేరేవారిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నా. వైసీపీ కార్యకర్త చనిపోతే కనీసం పట్టించుకోరు, కానీ టీడీపీ కార్యకర్తకు ఏదన్నా అయితే కంటికిరెప్పలా చూసుకుంటున్నాం. కార్యకర్తల సంక్షేమానికి రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెట్టాం.

**భువనేశ్వరమ్మకు కానుకగా ఇస్తాం: యార్లగడ్డ**

కలసికట్టుగా పని చేసి గన్నవరంలో వంశీని ఓడిస్తాం. గన్నవరాన్ని భువనేశ్వరమ్మకు కానుకగా ఇస్తాం. నేను పెత్తనం చేయడానికి పార్టీలోకి రాలేదు, గన్నవరంలో టీడీపీ జెండా ఎగరేయడానికి వచ్చా. టీడీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానని టిడిపి నేత యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. వైసీపీలో నాతో పాటు పలువురు కార్యకర్తలకు తీరని అన్యాయం జరిగింది. నేను అధికారం కోసం టీడీపీలోకి రాలేదు, వంశీని ఓడించడమే మా లక్ష్యం. నేను నిజాయితీగానే పని చేస్తున్నా. వైసీపీ నుండి వచ్చే కార్యకర్తలు, నాయకులు ఏమీ ఆశించి రావడంలేదు. గన్నవరానికి మంచి భవిష్యత్ ఉండాలని, అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. నేను ఓడిన తర్వాత 4నెలలు ఇంచార్జ్ గా ఉన్నా టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించలేదు. దార్శనికుడు చంద్రబాబు విజన్ వల్లే ఐటీ రంగం అబివృద్ధి చెందింది. గత నాలుగేళ్లుగా గన్నవరంలో భూముల రేట్లు తగ్గిపోయాయి. గన్నవరానికి టీడీపీ ఏం చేసిందో నాకు అవగాహన ఉంది. నాతో పాటు వచ్చిన వైసీపీ నేతలతో టీడీపీ కార్యకర్తలు కలసి పనిచేస్తారు, సమస్య ఉంటే కలసి కూర్చుని మాట్లాడుకుందాం. రాబోయే తరానికి లోకేష్ దిక్సూచిగా ఉంటారు. కుప్పంను ఎలా చూస్తున్నారో గన్నవరంను కూడా చంద్రబాబు, లోకేష్ అలాగే చూడాలని యార్లగడ్డ కోరారు.

**టిడిపిలో చేరిన వైసిపి నాయకులు**

యువనేత లోకేష్ సమక్షంలో వైసిపి ముఖ్యనేతలు టిడిపిలో చేరారు. పసుపుకండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గన్నవరం మాజీ ఎంపీపీ తుల్లిమిల్లి ఝాన్సీ, వైస్ ఎంపీపీ సుధీర్, గన్నవరం ఎంపీటీసీలు రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీసీటీ కోటిరెడ్డి, కో-ఆపరేటివ్ అధ్యక్షుడు గొండిశివ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తగరం కిరణ్, ప్రసాదంపాడు అధ్యక్షులు గూడవల్లి శ్రీనివాస్, గన్నవరం నియోజకవర్గ ప్రచారకర్త విజయారావు, రామవరప్పాడు మాజీ ఉపాధ్యక్షులు కొల్లా ఆనంద్, గన్నవరం మహిళా అధ్యక్షురాలు బాడుగ ఝాన్సీ, నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పరసా కిరణ్ కుమార్, కాసరనేని రంగబాబు, కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ పద్మప్రియ, రామవర్పాడు వార్డు మెంబర్లు, కొంగన రవి, బి.సురేష్, ఆజాద్ సహా 120 మంది క్రియాశీలక నేతలు, వారి అనుచరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపిలు కొనకళ్ల నారాయణ, కంభంపాటి రామ్మోహన్, మాజీమంత్రులు దేవినేని ఉమా, నెట్టెం రఘురామ్, కొల్లు రవీంద్ర, టిడిపి పొలిట్ బ్యూరోడ సభ్యుడు బోండా ఉమ, బచ్చుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# కడపకు విమాన సర్వీసులు నిలిపివేస్తామంటున్న ఇండిగో.

**-బకాయి నిధులు పెండింగ్ పెట్టిన ఏపీ ప్రభుత్వం.**




ఆంధ్ర ప్రగతి కడప ఆగస్టు 23: ఏపీ ప్రభుత్వం బకాయి నిధులు ఇవ్వట్లేదని కడపకు విమాన సర్వీసులు నిలిపివేస్తామంటున్న ఇండిగో.ఏపీ ఎయిర్‌పోర్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఇండిగో సంస్థ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఏటా 20 కోట్లు ఇండిగో సంస్థకు చెల్లిస్తామని ఒప్పందం చేసుకోగా ఆ నిధులు ఇవ్వకపోవడంతో సెప్టెంబర్ 1 నుండి విమాన సర్వీసులు నిలిపివేయాలని ఇండిగో ఇప్పటికే టికెట్ల విక్రయం ఆపేసింది.

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి.

## - అర్ నారాయణ మూర్తి



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్టు 23: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం కాకుండా ప్రభుత్వాలు చొరవ చూపాలని సినీ డైరెక్టర్ ఆర్ నారాయణ మూర్తి పేర్కొన్నారు.తిరుమల నుండి హైదరాబాద్ వెళ్ళుతూ ఎన్ హెచ్ 40 మార్గమధ్యంలో శిరివెళ్ల మెట్ట వద్ద ఆయన విలేకరులతో ముచ్చటించారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎంతో ఆశతో కోచింగ్ సెంటర్ వాళ్లకు లక్షలు వెచ్చించి ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన భాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. పల్లెలు పట్టణాలకు పట్టుకొమ్మలాంటివని పల్లెలు పాడిపంటలతో పచ్చని పైరులతో కలకలలాడినప్పుడే ఈ రాష్ట్రం దేశం ఉంటుందని కార్మికులను కర్షకులను నిరుద్యోగ యువతను ప్రభుత్వాలు ఆదరించినప్పుడే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సామాజిక కోణంలో ఒక చిత్రం నిర్మించి నటిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

# ఉపాధ్యాయులకుఆత్మీయ సత్కారం.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 23: నంద్యాల జిల్లా చెన్నూరు గ్రామం చెన్నూరు ఎంపీ యుపిఎస్ ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయులు నంద్యాల జిల్లా విద్యాశాఖ ఉపాధ్యాయుల బదిలీలలో చెన్నూరు గ్రామం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు. వి. షణ్ముఖరెడ్డి. కృష్ణారెడ్డి. రామకృష్ణారెడ్డిలు. బదిలీ కావడంతో వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. విజయ విద్యావతి. గ్రామ సర్పంచ్ నాగభూషణం. రిటైర్డ్ ఎంఈఓ చిట్టిబాబు. పాఠశాల ఉపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.విజయ విద్యావతి. ఉపాధ్యాయులను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గర్వించదగినదని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేరువ చేసే సామర్థ్యం ఒక ఉపాధ్యాయులకే ఉంటుందని ఆమె అన్నారు. అలాగే గ్రామంలోని ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా చక్కగా పాఠశాల వచ్చి ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ఉన్నత చదువులు చదివి భావితరాల భవిష్యత్తుకి ఉపయోగపడేలా ఎదగాలని కన్న తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె విద్యార్థులకు తెలియజేశారు.

# గ్రీన్ ఎనర్జీలో రాష్ట్రానికి రూ. 25,800 వేల కోట్ల పెట్టుబడులు.-సీఎం జగన్

సోలార్, విండ్ ఎనర్జీ ప్రాజెక్టులతో భవిష్యత్తులో వందేళ్ల పాటు మెగావాట్ కు లక్ష రూపాయల చొప్పున రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని వివరించారు. తాజా ప్రాజెక్టులతో ఏపీ గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. 8 వేల ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు అవుతున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు.

నంద్యాల జిల్లాలోని అవుకు, పాణ్యం, బేతంచెర్ల, డోన్ మండలాల్లో ఈ సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. అవుకు మండలంలో జూనూతల, ఉప్పలపాడు, కొండమనాయునిపల్లి గ్రామాల్లో గ్రీన్‌కో ఎనర్జీస్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 2,300 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, పాణ్యం మండలం కందికాయపల్లె గ్రామంలో ఏఎంగ్రీన్ ఎనర్జి ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 700 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, 300 మెగా వాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు, బేతంచెర్ల మండలం ముద్దవరం, డోన్ మండల కేంద్రంలో ఎకోరెన్ ఎనర్జి ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 1000 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, 1000 మెగా వాట్ల విండ్ పవర్ ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయిని, మరో గ్రీన్ ఎనర్జి ప్లాంట్ కోసం ఎన్‌హెచ్‌పీసీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు సీఎం జగన్ వివరించారు.

**8 వేల ఎకరాల్లో దేశంలోనే పెద్ద సోలార్ పవర్ ప్లాంట్**

తాజా పెట్టుబడులతో రాష్ట్రంలో 8 వేల ఎకరాల్లో దేశంలోనే పెద్ద సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కానుందని సీఎం జగన్ పేర్కొన్నారు. గ్రీన్‌కో ఎనర్జికి సంబంధించి సౌర విద్యుత్ ప్రాజెక్టు దాదాపుగా రూ. 10,350 కోట్ల పెట్టుబడితో 2300 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రాజెక్టు ఇదని, దీనితో ప్రభుత్వానికి కూడా ఆదాయం పెరుగుతుందని సీఎం వెల్లడించారు. 16 వేల మిలియన్ యూనిట్లకు సంబంధించి సోలార్ ఎనర్జి కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రూ 2.49 పైసలతో ఎంఓయూ చేసుకున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఎన్‌హెచ్‌పీసీతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇది సహాయపడుతుందని, భవిష్యత్తులో ప్రభుత్వం పై కానీ, ధర్మల్ పవర్ స్టేషన్ పై కానీ భారం పడకుండా రైతులు ఉచిత విద్యుత్ అందించేందుకు ఈ ప్రాజెక్టులు ఉపయోగపడతాని చెప్పారు. అంతేకాకుండా మరికొన్ని చోట్ల విద్యుత్ ప్లాంట్లను నిర్మిస్తామని పేర్కొన్నారు.గ్రిని ఎనర్జీ ఉత్పత్తి చేసే విషయంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

**భవిష్యత్తులో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులే ఆధారం**

పంప్ స్టోరేజ్ ప్రాజెక్టుల వల్ల భవిష్యత్తు తరాలకు గ్రీన్ ఎనర్జీ అందుతుందని సీఎం పేర్కొన్నారు. కాలుష్య కారక విద్యుత్‌పై ఆధారపడే పరిస్థితి క్రమేణా తగ్గుతుందని, భవిష్యత్తులో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. వీటికి అనుబంధంగా సోలార్, విండ్ ప్రాజెక్టులు అనుసంధానం అవుతున్న తీరు గ్రీన్ ఎనర్జీలో విప్లవానికి దారితీస్తాయని చెప్పారు. ఉదయం 6 నుంచి సాయంత్రం వరకూ సోలార్ వస్తుందని, సాయంత్రం నుంచి తెల్లవారుజామువరకు విండ్ ఎనర్జీని వాడుకోవచ్చని, పీక్ అవర్స్‌లో పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను వినియోగించుకుంటామని సీఎం వెల్లడించారు. ఒక కృత్రిమ బ్యాటరీగా పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు పనిచేస్తాయని, కాలుష్య రహిత విద్యుత్ ఉత్పాదనలో ఏపీ మొదటి స్థానంలో నిలిచేలా ఈ అడుగులు వేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. ఏపీలో 8999 మెగావాట్లకు సంబంధించి సోలార్, విండ్ పవర్ ఉందని, రైతులకు ఉచితంగా పగటిపూటే విద్యుత్తు అందుబాటులోకి రావాలని, 7200 మెగావాట్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో రూ.2.49లకే ఒప్పందం కుదుర్చుకున్నామని చెప్పారు.

**రూ. 10 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుకు ఎన్‌హెచ్‌పీసీతో ఒప్పందం**

29 ప్రాజెక్టులకు సంబంధించి 33వేల మెగావాట్లకు పైగా ప్రాజెక్టు నివేదికలు, కొన్ని డీపీఆర్‌లు కూడా సిద్ధమైయ్యాయని వివిధ కంపెనీలకు అలాట్‌మెంట్‌కూడా చేశామన్నారు. ఇందులో భాగంగానే ఎన్ హెచ్ పి సి తో ఒప్పందం చేసుకుంటున్నామని, యాగంటిలో, కమలపాడులో దాదాపుగా 2వేల మెగావాట్లకు సంబంధించి రూ.10వేల కోట్లతో చెరిసగం వాటాతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఎంఓయూ కుదుర్చుకుంటున్నాని, ఈరెండు సంస్థలూ మరింతగా అడుగులు ముందుకేసేందుకు మరో 3700 మెగావాట్లకు సంబంధించిన ఫీజబిలిటీ స్టడీలు జరగుతున్నాయని తెలిపారు.

**వందేళ్లపాటు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం**

ప్రతి మెగావాట్ ఉత్పత్తికి ఈ ప్రాజెక్టుల నుంచి వందేళ్ల పాటు రాయల్టీ కింద రాష్ట్ర ప్రభుత్వానికి రూ. లక్ష చొప్పున ఆదాయంతో పాటు జీఎస్టీ ఆదాయం కూడా ప్రభుత్వానికి వస్తుందని సీఎం జగన్ తెలిపారు. ప్రాజెక్టులకు సహకారం అందిస్తున్న రైతులకు, రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా ఉంటూ ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.30 వేలు లీజు పేరున ఆదాయం వస్తుందన్నారు. ప్రతి రెండేళ్లకు 5 శాతం లీజు రుసుము పెరుగుతుందని, ఈ ప్రాజెక్టుల వల్ల రైతులకు మంచి జరుగుతుందని తెలిపారు. దశాబ్దాలుగా నీళ్లకు కటకటలాడే ప్రాంతాల్లో ఈ ప్రాజెక్టుల కారణంగా రైతులకు మంచి జరుగుతుడంతో పాటు యువతకు స్థానికంగా గ్రీన్ ఎనర్జి ప్రాజెక్టుల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సీఎం జగన్ పేర్కొన్నారు.

